# శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

అడ్మిన్  ఆఫీసు , ములుగు (వి &మం.), సిద్దిపేట్ జిల్లా – 502279, తెలంగాణ

## రాష్ట్ర రైతాంగనికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

**26-02-2026 నుండి 04-03-2026**

**గత రెండు రోజుల వాతావరణం**

* గత 2 రోజులు రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం పొడిగా ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు 29°C – 34°C మధ్య ఉండగా, కనిష్ట ఉష్ణోగ్రతలు 22°C – 26°C వద్ద నమోదయ్యాయి.

**తదుపరి ఐదు రోజుల వాతావరణ సూచన**

- పగటిఉష్ణోగ్రత: 29°C – 37°C
- రాత్రిఉష్ణోగ్రత: 17°C – 22°C (రాత్రి ఉష్ణోగ్రతల పెరుగుదలను సూచిస్తుంది).
- ప్రస్తుతం ఉన్న వెచ్చని పగలు మరియు చల్లని రాత్రులు చాలా కూరగాయల పంటల పెరుగుదలకు అనుకూలంగా ఉన్నాయి, కానీ ముఖ్యంగా నీటి పారుదల పరిస్థితులలో పీల్చేతెగుళ్ళు మరియు ప్రారంభ వ్యాధుల సంభవానికి కూడా అనుకూలంగా ఉన్నాయి.

**వాతావరణ ఆధారిత కూరగాయల సిఫార్సులు:**

- **సాధారణ నిర్వహణ & నర్సరీ**
- ముఖ్యంగా లోతులేని వేర్లు ఉన్నఆకు కూరలకు, నేల తేమను సరైన స్థాయిలో నిర్వహించడానికి తేలికైన మరియు తరచుగా నీటి పారుదల అందించండి.
- నీరు నిలిచిపోకుండా చూసుకోవాలి. వేర్లవ్యాధులను నివారించడానికి సరైన నీటి పారుదల వ్యవస్థను నిర్ధారించుకోండి.
- తేమను కాపాడటానికి మరియు కలుపు మొక్కలను అణిచివేయడానికి మల్చింగ్ (సేంద్రీయ లేదా ప్లాస్టిక్) వేయండి.
- నిలబడిఉన్నపంటలలో అంతరకృషి  కార్యకలాపాలను (కలుపు తీయడం మరియు భూమిని పైకిలేపడం) నిర్వహించండి.
- ఈ వారం కురిసే భారీ వర్షాల నుండి మీ కూరగాయల పంటలను రక్షించుకోవడానికి ఈక్రింది సూచనలను పాటించండి:
- **నీటి నిల్వ నివారణ** - వేరుకుళ్లు తెగులు సోకకుండా ఉండటానికి, పొలంలోని కాలువలను శుభ్రం చేసి అదనపు నీరు వెంటనే బయటకు వెళ్ళేలా చూడండి.
- **మొక్కలకు ఊతం** - గాలి తీవ్రతకు టమోటా వంటి పొడవైన మొక్కలు పడిపోకుండా ఉండటానికి వాటికి కర్రలతో ఊతం ఇవ్వండి.

- **ఎరువుల వినియోగం-** వర్షం కురుస్తున్నప్పుడు ఎరువులు వేయకండి, ఎందుకంటే అవి నీటితో పాటు కొట్టుకుపోయే అవకాశం ఉంది.
- **తెగుళ్లనివారణ-** అధిక తేమ వల్ల వచ్చే శిలీంధ్ర (Fungal) వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి, పంటను నిరంతరం గమనిస్తూ ఉండండి.
- **కోత-** వర్షం తగ్గిన వెంటనే, పండిన కూరగాయలను త్వరగా కోయండి. దీని వల్ల అవి పాడవకుండా ఉండటమే కాకుండా మార్కెట్‌లో మంచి నాణ్యతను కలిగిఉంటాయి.

- **తెగులు & వ్యాధుల నిర్వహణ**

- **అఫిడ్స్** (టమోటా, మిరపకాయ, బీన్స్, దోసకాయ, గుమ్మడికాయ మరియు ఆకు కూరలు)

  ఫిప్రోనిల్ 5% SC @ 2 ml/L లేదా ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 ml/L నీటిలో పిచికారీ చేయండి.

- **పండ్ల తొలుచు పురుగు (వంకాయ, టమోటా)**
  - ఫ్లూబెండియామైడ్ + థియాక్లోప్రిడ్ @ 0.5 ml/L లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ + ఫిప్రోనిల్ @ 1.2 ml/L పిచికారీ చేయండి.
- **నల్ల తామరపురుగులు (మిరపకాయ, వంకాయ)**
  - ఎకరానికి 20 నీలిరంగు స్టిక్కీ ట్రాప్‌లు మరియు 20 పసుపు స్టిక్కీ ట్రాప్‌లను ఏర్పాటు చేయండి.
  - బ్యూవేరియా బాసియానా @ 5 గ్రా/L లేదా స్పినెటోరామ్ @ 1.0 ml/L పిచికారీ చేయండి.
- **తెల్లదోమ (టమాటా, బెండకాయ, మిరపకాయ)**
  - ఎకరానికి 20 పసుపు స్టిక్కీ ట్రాప్‌లను ఏర్పాటు చేయండి.
  - ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 ml/L పిచికారీ చేయండి.
- **పాము పొడ (టమాటా, వంకాయ, పుచ్చకాయ, కాకరకాయ, సొరకాయ మరియు బీరకాయ)**
  - స్పినోసాడ్ 45 SC @ 0.3 ml/L లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ 5 SG @ 0.4 g/L పిచికారీ చేయండి.
- **ఆకుమచ్చలు (సెర్కోస్పోరా / ఆల్టర్నేరియా) (కూరగాయలు)**
  - కార్బెండజిమ్ + మాంకోజెబ్@ 2 g/L లేదా హెక్సాకోనజోల్@ 1 ml/L పిచికారీ చేయండి.
- **తుప్పు (చిక్కుడు, గోరు చిక్కుడు ఫ్రెంచి బీన్ మరియు అలసందలు )**
  - హెక్సాకోనజోల్ 5 EC @ 1 ml/L లేదా టెబుకోనజోల్ 25 EC @ 1 ml/L పిచికారీ చేయండి.
- **మొజాయి క్వ్యాధి ( పుచ్చకాయ & పొట్ల కాయ)**
  - ఇమిడా క్లోప్రిడ్ 17.8 SL @ 0.3 ml/L లేదా ఎసిటామిప్రిడ్ 20 SP @ 0.3 g/L లేదా డైమె థోయేట్ 30 EC @ 1 ml/L పిచికారీ చేయడం ద్వారా కీటకాల వాహకాలను నియంత్రించండి.

- **మిర్చి -** పూత మరియు కాయ దశలో వర్షాలు పడినప్పుడు మిర్చిలో ఫ్రూట్ రాట్ (ఆంత్రాక్నోస్) తీవ్రత పెరుగుతుంది. నివారణకు పొలంలో నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజ్ సక్రమంగా ఏర్పాటు చేయాలి మరియు దెబ్బతిన్న కాయలను వెంటనే తొలగించి నాశనం చేయాలి. రక్షణాత్మకంగా కార్బెండజిమ్ + మ్యాంకోజెబ్ @ 2 గ్రా/లీ లేదా అజాక్సీస్ట్రోబిన్ @ లేబుల్ సూచనల మేరకు 7–10 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి. అవసరమైతే స్టిక్కర్ కలపడం మంచిది. అధిక నత్రజని ఎరువులు నివారించి, పొటాష్ ఎరువులు సమతుల్యంగా ఇవ్వడం ద్వారా కాయల దృఢత్వం పెరిగి కుళ్ళు సమస్య తగ్గుతుంది. తొందరగా గుర్తింపు మరియు సమయానుకూల నిర్వహణతో ఫ్రూట్ రాట్ నియంత్రణ సాధ్యమవుతుంది.

**పండ్లు**

- **మామిడి -** మామిడి ఇప్పుడు జొన్న గింజ, బఠాణీ గింజ దశలో ఉంది. వర్షం పడినప్పుడు గాలిలో తేమ పెరిగి బూడిద తెగులు వచ్చే అవకాశం ఉంది. వర్షం ఆగి, ఆకులు ఆరిన వెంటనే లీటరు నీటికి 1 మీ. లి. హెక్సకోనోజోలె కలిపి పిచికారీ చేయడం ద్వారా ఈ తెగులును నివారించవచ్చు. నల్ల మచ్చ తెగులు కనిపించినట్లయితే లీటరు నీటికి కార్బెన్డజిమ్ @1 గ్రా. లేదా కార్బెన్డజిమ్ + మాంకోజెబ్ @ 2 గ్రా/ లి. నీకేటి కలిపి పిచికారీ చేయాలి. చెట్ల మొదలలో నీరు నిలువకుండా చూసుకోవాలి. వర్షం తరువాత మబ్బులతో కూడిన వాతావరణం ఉంటె తేనే మంచు పురుగు ఉధృతి పెరిగే అవకాశం ఉంది. దీనికోసం ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మీ. లి. లేదా థయోమిథాక్సమ్ @ 0.4 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. అధికంగా పిందెలు రాలితే ప్లానోఫిక్ @ 4-5 మీ. లి.'/25 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- **జామ -** టీ దోమ మరియు కాంకర్ యొక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను సేకరించి నాశనం చేయాలి మరియు తరువాత ల్యామ్డాసైహలోథ్రిన్ @ 0.5-1.0 మి.లీ/లీటరు + (కార్బెండజిమ్ + మాంకోజెబ్)@ 2 గ్రా/లీ చొప్పున పిచికారీ చేయాలి.
- **నిమ్మమరియు బత్తాయి -** నిమ్మ మరియు బత్తాయి తోటలలో అకాల వర్షాల కారణంగా నీరు నిలిచిపోవడం గమనించినట్లయితే, సాధ్యమైనంత త్వరగ నీరు బయటకు పంపాలి. నిమ్మ తోటలలో గజ్జిసోకిన కొమ్మలు మరియు ఆకులను తొలగించి నాశనం చేసి, ఆ పైకాపర్ఆక్సిక్లోరైడ్ 50 WP @ 3 g/l నీటిలో పిచికారీ చేయాలి. బత్తాయిలో పాముపుడ తెగులు నియంత్రించడానికి, ఇమిడాక్లోప్రిడ్ 0.3 ml/l నీటిలో పిచికారీ చేయాలి

**ఔషధ మరియు సుగంధ మొక్కలు**

- **పసుపు**
  - ఉడక బెట్టిన పసుపును చదునైన, శుభ్రమైన నేల లేదా టార్పాలిన్ షీట్ లేదా సిమెంట్ ప్లాట్ ఫాం పై కుప్పగా పోయాలి. 24 గంటల తర్వాత 2, 3 అంగుళాల మందం ఉండేలా పరచాలి.
  - ఎండిన పసుపు కొమ్ములు పై నున్న ముడుతలు, పొలుసులు, చిన్నవేర్లు వంటివి తొలగించి ఆకర్షణీయంగా మెరుగు పరిస్తే మార్కెట్లో మంచి ధర లభిస్తుంది.
- **అలోవెరా:** మొక్కల పునర్వృద్ధి కోసం మట్టిని ఎత్తిపోయడం (ఎర్తింగ్అప్), ఎరువుల వాడకం, అవసరానికి అనుగుణంగా నీరుపట్టడం మరియు మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టాలి.
- **అశ్వగంధ:** పొలంలో మిగిలిన పంట అవశేషాలను తొలగించాలి. నేలలో ఉన్న కీటకాలు, వ్యాధులను బయటకు తేవడానికి లోతుగా దున్నాలి.
- **లెమన్‌గ్రాస్:** ఎరువుల వాడకం అనంతరం అవసరాన్ని బట్టి నీరుపట్టాలి.
- **జెరానియం**- అవసరానికి అనుగుణంగా నీరు పట్టి, కలుపు తొలగింపు మరియు మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టాలి.
- **పుదీనా**- తగిన మట్టి తేమను నిలుపుకోవాలి; కలుపు నియంత్రణ మరియు మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టాలి.
- **తులసి**- అవసరానికి అనుగుణంగా నీరు పట్టి, అవసరమైతే ఎరువులు వేయాలి.
- **ఆయిల్ పామ్**- ఎదిగిన ఆయిల్ పామ్ తోటల్లో తగిన మట్టితేమను కాపాడేందుకు ప్రతిరోజూ ఒక్కో మొక్కకు సుమారు 160–200 లీటర్ల నీరు అందిస్తూ క్రమబద్ధమైన సేద్యం నిర్వహించాలి. మార్చినెలలో ఉష్ణోగ్రతలు పెరగడం ప్రారంభమవుతుంది. జనుము పూత దశకు రాగానే జనుమును ముక్కలుగా కోసి పాదులో వేసుకోవాలి. ఎండిన ఆకులు, మగ పూల గుత్తులు, కొబ్బరి దొప్పలు, ఖాళీ గెలలు మొదలుగునవి మల్చింగ్ కు ఉపయోగించవచ్చు. ఎదిగిన తోటల్లో ప్రతినెలా ఒక ఎకరాకు 5 కేజీల యూరియా, 3 కేజీల డి.ఏ.పి., 5 కేజీల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ , 1.2 కిలోల మెగ్నీషియం సల్ఫేట్ మరియు 240 గ్రాముల బోరాక్స్ ని బిందు/తుంపర సేద్యం ద్వారా అందిస్తూ ఫర్టిగేషన్ కొనసాగించాలి.

**పూలు**

- అధిక వర్షాల సమయంలో పూలసాగుచేసే రైతుల కోసం రూపొందించిన **అత్యవసరప్రణాళిక** (Contingency Plan) ఇక్కడ ఉంది.
- **అధిక వర్షాల సమయంలో పూల పంటల అత్యవసర ప్రణాళిక**
  - ➢ అధిక వర్షాపాతం కారణంగా బంతి, సుగంధరాజు, మల్లె మరియు గులాబీ వంటి పంటలలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే అవకాశం ఉంది. కావున, రైతులు తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించడమైనది. అలాగే, నీరు నిల్వ ఉండటం వల్ల వేరు కుళ్లు తెగుళ్లు వచ్చే ప్రమాదం ఉంది.
- **నివారణకు చర్యలు**
  - ➢ **నీటియాజమాన్యం** - పొలంలో నిలిచిన అదనపు నీటిని కాలువల ద్వారా వెంటనే బయటకు పంపాలి.
  - ➢ **అంతర కృషి** - నేల పదును చూసి అంతర కృషి (Inter-culturing) చేయడం ద్వారా వేర్లకు గాలి తగిలేలా చూడాలి.
  - ➢ **పోషకాల యాజమాన్యం** - వర్షాల వల్ల కొట్టుకుపోయిన పోషకాలను భర్తీచేయడానికి సిఫార్సు చేసిన మేరకు అదనపు నత్రజని (Nitrogen) ఎరువులను పై పాటుగా వేయాలి.
  - ➢ **మొక్కల రక్షణ** - రసం పీల్చే పురుగుల నివారణకు తగిన కీటక నాశనులను పిచికారీ చేయాలి.
  - ○ వేరు కుళ్లు తెగులు నివారణకు శిలీంధ్రనాశని (Fungicide) ద్రావణాన్ని మొక్క మొదళ్లలో పోయాలి (Drenching).

సిద్ధం చేసిన ఈ సమాచారం అధిక వర్షాపాతం లేదా తేమ ఉన్నప్పుడు పూల్ల మొక్కల సంరక్షణకు ఉపయోగపడుతుంది:

- **మల్లె (Jasmine)**
  - ➢ **నీటి పారుదల:** నీరు నిల్వ ఉండ కుండా కాలువల ద్వారా బయటకు పంపాలి. మల్లె మొక్కకు నీరు నిలిస్తే వేరు కుళ్లు తెగులు వచ్చే అవకాశం ఉంది.
  - ➢ **పిందెలు/ పిలకలు తొలగింపు:** మొక్క మొదలు నుంచి వచ్చే అనవసరపు పిలకలను తొలగించి, శక్తి పూత వైపు మళ్లేలా చేయాలి.
  - ➢ **ఎరువుల యాజమాన్యం** : అధిక వర్షాల వల్ల కొట్టుకు పోయిన పోషకాలను భర్తీ చేయడానికి **నత్రజని** (N) మరియు **పొటాష్** (K) ఎరువులను పై పాటుగా వేయాలి.
  - ➢ **తెగుళ్లనివారణ:** అధిక తేమ వల్ల వచ్చే మొగ్గ తొలిచే పురుగు మరియు నల్లి పట్ల జాగ్రత్తగా ఉండాలి.
- **నిత్యమల్లె / తంగేడు / సుగంధరాజు (Tuberose)**
  - ➢ **ఊతం ఇవ్వడం (Staking):** సుగంధరాజు పూల కాడలు పొడవుగా ఉండి, గాలికి లేదా తడికి పడిపోయే అవకాశం ఉంటుంది. కాబట్టి కర్రలతో ఊత ఇవ్వాలి.

- **మట్టి ఎగ దోయడం (Earthing up):** మొక్క మొదలవద్ద మట్టిని ఎగదోయడం వల్ల నీరు నిల్వఉండదు మరియు మొక్క పడి పోకుండా బలంగా ఉంటుంది.
- **శిలీంధ్రనాశని:** అధిక తేమ వల్ల గడ్డ కుళ్లు (Bulb rot) రాకుండా కార్బండిజం (2 గ్రా. లీటరు నీటిలో) కలిపి నేలపై చల్లాలి.

- **గులాబీ (Rose)**

- **కత్తిరింపులు (Pruning):** ఎండి పోయిన మరియు తెగులు సోకిన కొమ్మలను కత్తిరించాలి.
- **పేస్ట్ అప్లికేషన్:** కత్తిరించిన కొమ్మల చివరన **కాపర్ ఆక్సీక్లోరైడ్** (COC) పేస్టును పూయాలి. దీనివల్ల డై-బ్యాక్ (కొమ్మల ఎండు తెగులు) రాకుండా ఉంటుంది.
- **నేల వాయు ప్రసరణ:** నేల కొంచెం ఆరిన తర్వాత తేలికగా త్రవ్వడం (Hoeing) ద్వారా వేర్లకు గాలి తగిలేలా చేయాలి.
- **ఆకు మచ్చ తెగులు :** వర్షాల సమయంలో వచ్చే 'నల్ల మచ్చ తెగులు' నివారణకు మ్యాంకోజెబ్బంటి (2 గ్రా. లీటరు నీటిలో) శిలీంధ్ర నాశనిని పిచికారీ చేయాలి.

**ముఖ్యమైన సూచన:** ఈ పంటలకు వర్షాల తర్వాత లీటరు నీటిలో 19:19:19 ఎరువును 5 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయడం వల్ల మొక్క త్వరగా కోలుకుంటుంది.